జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం | 21 | మార్చి | 2026 పేజీలు 11



2

## కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### శ్రద్ధగా చదివి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలి: కలెక్టర్ గరిమ అగ్రవాల్

తంగళ్ళపల్లి మార్చి 20(ప్రజా జ్యోతి): తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల, సిబ్బంది హాజరు రిజిస్టర్,కిచెన్, స్టోర్ రూం పరిశీలించారు.



## పోలీస్ సిబ్బంది విశ్రాంతి గది ప్రారంభం

2



ఝూలేలాల్ జీ స్ఫూర్తితో

# సింధీలకు గుర్తింపు

- పార, పారిశ్రామిక, సేవా రంగాల్లో ముందున్న సింధీ సమాజం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్ బ్యూరో, మార్చి 20 (ప్రజాజ్యోతి) భారతదేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా వ్యాపించి ఉన్న ఒక ప్రాచీన, సాంస్కృతికంగా సమృద్ధి చెందిన సమాజం సింధీలదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. దేశ విభజన సమయంలో సింధీ సమాజానికి విపరీత నష్టం జరిగినా, ఝూలేలాల్ జీ స్ఫూర్తితో ముందుకుసాగారన్నారు.

2

## గడువులోగా అభివృద్ధి పనులు

# పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- 15 రోజుల్లో పాఠశాల పనులు పూర్తి చేయాలి
- రామగిరి–మంథని పరిధిలో విస్తృత పర్యటన
- ఆసుపత్రి, విద్యాసంస్థల పనులపై కఠిన ఆదేశాలు

రామగిరి, మార్చి 20 (ప్రజాజ్యోతి) : నిర్ణీత గడువులోగా చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం రామగిరి మండలం, మంథని పట్టణ పరిధిలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ ముందుగా రామగిరి మండలంలోని కేజీబీవీ పాఠశాల, నూతన తహసిల్దార్ కార్యాలయ భవన స్థలాన్ని పరిశీలించి పనులను వేగవంతం చేయాలని సూచించారు.

2



2

## ప్రభుత్వ విప్పకు అపూర్వ స్వాగతం

- అడుగడుగున జన నీరాజనాలు
- భారీ బైక్ ర్యాలీతో ఎమ్మెల్యే విజయ రమణారావుకు ఘన సన్మానం



సుల్తానాబాద్, మార్చి 20 (ప్రజా జ్యోతి) : పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రభుత్వ విప్పగా ఎన్నికైన అనంతరం, తొలిసారిగా హైదరాబాద్ నుండి నియోజకవర్గానికి చేరుకున్న సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు అపూర్వ స్వాగతం పలికాయి. దుబ్బపల్లి నుంచి గర్రెపల్లి, కాట్నపల్లి, శాస్త్రి నగర్ మీదుగా సుల్తానాబాద్ వరకు మార్గమంతా పండుగ వాతావరణం నెలకొంది.ప్రతి గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గజమాలతో ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు.

2

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

▸మొదటిపేజీ తరువాయి

మెనూ చార్ట్ పరిశీలించి ఆహార పదార్థాలను పరిశీలించారు. హాస్టల్ ఆవరణలో పలు అభివృద్ధి పనుల పురోగతి పై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులను పరీక్షల మధ్య విరామ సమయం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. శ్రద్ధగా అన్ని పాఠ్యాంశాలు మరోసారి చదవాలని,సమాధానాలు రాయాలని సూచించారు. మ్యాథ్స్,సైన్స్ సబ్జెక్ట్ లలో పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు.

# ప్రభుత్వ విప్పకు అపూర్వ స్వాగతం

▸మొదటిపేజీ తరువాయి

అడుగడుగున నీరాజనాలతో అభినందనలు తెలియజేశారు. దుబ్బపల్లి నుంచి ప్రారంభమైన భారీ బైక్ ర్యాలీ సుల్తానాబాద్ వరకు ఉత్సాహంగా కొనసాగింది. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.సుల్తానాబాద్‌లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, పల్ల సురేష్, అపర్ణల ఆధ్వర్యంలో భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. గర్రెపల్లిలో మాజీ సింగిల్ విండో చైర్మన్ కల్లేపల్లి జానీ ఆధ్వర్యంలో విశేష స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్ నాయక్, దామోదర్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్, రైతు సెల్ మండల అధ్యక్షులు పన్నాల రామన్న, కౌన్సిలర్లు చింతల రాజు, ఉట్ల వరప్రదీప్, తొర్రికొండ ప్రభాకర్, సిద్ద తిరుపతి సహా అనేక మంది నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఇక ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర్, మాజీ అధ్యక్షులు కల్వల శ్రీనివాస్‌తో పాటు ఇతర నాయకులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి ఎమ్మెల్యే విజయరమణారావుకు ప్రభుత్వ విప్పుగా ఎన్నికైన సందర్భంగా ఘన స్వాగతం పలికారు.

# పోలీస్ సిబ్బందికి విశ్రాంతి గది ప్రారంభం

**కరీంనగర్ క్రైం,మార్చి 20,ప్రజాజ్యోతి:** పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మరో ముఖ్యమైన చర్యకు శ్రీకారం చుట్టారు.శుక్రవారం కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో సిబ్బందికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నూతన విశ్రాంతి గదిని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది రోజూ ఒత్తిడితో కూడిన విధుల్లో పాల్గొంటారని అలాంటి పరిస్థితుల్లో వారికి తగిన విశ్రాంతి సౌకర్యాలు కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. సిబ్బంది శారీరక,మానసిక ఆరోగ్యం మెరుగుపడితేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరని అన్నారు,ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్,ఏసీపీ విజయకుమార్,ట్రాఫిక్ ఏసీపీ వెంకటస్వామి,రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి, ఎస్సైలు నరేష్,లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గడువులోగా అభివృద్ధి పూర్తి చేయాలి

▸మొదటిపేజీ తరువాయి



అనంతరం మంథని పట్టణంలో సంగీత పాఠశాల, మున్సిపల్ కార్యాలయం, జూనియర్ బాయ్స్ స్కూల్, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించి గడువులు ఖచ్చితంగా పాటించాలని అధికారులను హెచ్చరించారు. ప్రత్యేకంగా సంగీత పాఠశాల అభివృద్ధి పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే షెడ్యూలు కులాల బాలికల వసతి గృహం, ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి సేవల నాణ్యతపై ఆరా తీశారు. రామగిరి కేజీబీవీలో సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన మాడ్యులర్ కిచెన్‌ను ప్రారంభించి స్టీమ్ రైస్ బాయిలర్, ఆటోమేటిక్ రోటి మేకర్, ఇడ్లీ బాయిలర్, ఎల్‌పీజీ గ్యాస్ లైన్, డైనింగ్ టేబుల్స్ వంటి సౌకర్యాలను పరిశీలించారు. కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని, తహసిల్దార్ కార్యాలయ పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. మంథని జూనియర్ బాయ్స్ స్కూల్‌లో పెండింగ్ చిన్నపాటి పనులను త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని, గురుకుల పాఠశాలలో స్టేజి, డార్మిటరీ, డైనింగ్ హాల్ పనులు పూర్తయిన నేపథ్యంలో మిగిలిన మరమ్మతులు, పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని సూచించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రినోవేషన్ పనులు, అంతర్గత సిసి రోడ్డు పనులు వేగవంతం చేయాలని, 50 పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని గడువులో పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో తహసిల్దార్ సుమన్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, టిజిఎంఎస్ఐడిసి ఈఈ విక్రమ్, పంచాయతీ రాజ్ ఈఈ శంకరయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఝూలేలాల్ జీ స్ఫూర్తితోసింధీలకు గుర్తింపు

▸మొదటిపేజీ తరువాయి



దేశ విభజన సమయంలో సింధీ సమాజానికి విపరీతమైన నష్టం జరిగినా, ఝూలేలాల్ జీ స్ఫూర్తితో ఆయన చూపిన బాటలో నడుస్తూ ప్రత్యేక గుర్తింపును తిరిగి తెచ్చుకుంటూ తమ సంప్రదాయాలను కొనసాగిస్తున్న ఘనత సింధీ సమాజానిదేనని పేర్కొన్నారు. శుక్రవారం సింధీల ఆర్యాధ్య దైవం ఝూలేలాల్ జయంతి. తెలుగు వారికి ఉగాది పర్వదినం మాదిరిగానే ఝూలేలాల్ జయంతి రోజే సింధీలు నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటారు. ఈ సందర్భంగా సింధీ సామాజిక వర్గం వారంతా కరీంనగర్ లోని గాంధీ రోడ్ వైశ్యా భవన్ సమీపంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. సింధీ యువకులు, మహిళలు ఉల్లాసంగా, ఉత్సాహంగా నృత్యం చేయగా, వారితో కలసి బండి సంజయ్ సైతం డ్యాన్సు చేశారు. అనంతరం సింధీలు నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సింధీ సామాజికవర్గాన్ని ఉద్దేశించి మాట్లాడారు.తెలుగు వారికి ఉగాది పర్వదినం ఎంతటి ప్రాధాన్యత ఉందో, సింధీ సమాజానికి ఈరోజు అంతటి ప్రాధాన్యత ఉందని బండి సంజయ్ పేర్కొన్నారు సింధీ ప్రజల ఆరాధ్య దైవం, మార్గదర్శకుడైన భగవాన్ ఝూలేలాల్ జీ జయంతి. ఆ మహానుభావుడు పుట్టిన రోజునే సింధీ సమాజమంతా నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటోందని తెలిపారు . ఈ వేడుకలనే ''చేటీ చంద్'' పర్వదినంగా భావిస్తూ సింధ్ సమాజం పండుగ జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అన్ని మతాలను గౌరవించాలని, న్యాయం కోసం ధైర్యంగా నిలబడాలనే ఝూలేలాల్ జీ సందేశం చిరస్మరణీయమన్నారు.వ్యాపారం చేయడంలో సింధీలు దిట్ట. అందుకే ప్రపంచంలోనే అపర కుబేరుల స్థానంలో చోటు సంపాదించుకున్న అదానీ కుటుంబానివి సింధీ మూలాలేనని తెలిపారు..ఇంత గొప్ప చరిత్ర ఉన్న సింధీ ప్రజలు ''ఝూలేలాల్ జీ'' బాటలో నడుస్తూ మరింతగా రాణిస్తూ సమాజానికి సేవ చేయాలని, కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలవాలని ఆకాంక్షించారు.

## కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ కార్యవర్గం

- చైర్మన్‌గా మళ్లీ డా. వి. నరేందర్ రెడ్డి ఎన్నిక




**కరీంనగర్ టౌన్,మార్చి 20( ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని స్థానిక వావిలాలపల్లి లో ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ చైర్మన్‌గా డా. వి. నరేందర్ రెడ్డి మరోసారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డా. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సైక్లింగ్ క్రీడకు ప్రత్యేక గుర్తింపు ఉందని, దీని విస్తరణకు మరింత ప్రచారం అవసరమని తెలిపారు. అధ్యక్షుడిగా ఎన్నికైన డా. కెప్టెన్ బి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా అసోసియేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు, క్రీడా ప్రోత్సాహక చర్యలు విజయవంతంగా నిర్వహించామని చెప్పారు.

## గ్రామపంచాయతీ సిబందికి దుస్తులు పంపిణి



**తిమ్మాపూర్ మార్చి 20 ( ప్రజాజ్యోతి )** గ్రామాన్ని పరిశుభ్రంగా ప్రతి రోజు ఉదయం నుంచి కష్టపడి వీధులను శుభ్రం చేస్తూ, చెత్తను తొలగిస్తూ మనకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తు ప్రజలందరు ఆరోగ్యంగా ఉండటానికి, వ్యాధులు రాకుండా ఉండటానికి కారణమైన గ్రామ పంచాయతీ సిబందికి మల్టీ పర్పస్ వర్కర్స్ కు కొత్త దుస్తులను మరియు సేఫ్టీ జాకెట్ హ్యాండ్ గ్లౌస్ పంపిణి చేసిన సర్పంచ్ ఎలుక అంజనేయులు కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక ఆంజనేయులు ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి, వార్డు సభ్యులు,మాజీ కోఆప్షన్ సభ్యులు కనపర్తి చంద్రశేఖర్, పంచాయతీ సెక్రెటరీ శ్రీధర్, కరోబార్ శ్రీనివాస్,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు తోఫా కిట్ల పంపిణీ



**కొనరావుపేట, మార్చి.20(ప్రజాజ్యోతి)** రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వం తరపున కోనరావుపేట మండలం నిమ్మపెల్లి గ్రామంలో ముస్లిం సోదరులకు తోఫాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కమ్మరి స్వప్న–నాగరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ గుప్తా, పాల్గొని నిరుపేద ముస్లిం కుటుంబాలకు 16 తోఫా కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మానుక సత్యం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాసెట్టి నాగరాజు, హజీమ్ పాషా, వాల్య నాయక్, నాయకులు నాగండ్ల భూమేష్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచపిచ్చుకలదినోత్సవం



**వేములవాడ,మార్చ్,20:ప్రజాజ్యోతి.** ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో పిచ్చుక గూళ్ళు ,ఆహార ధాన్యాలు, నీటి సమకూర్చుటపై ప్రాజెక్టు పని విద్యార్థులచే చేయించి , అంతరించి పోతున్న పక్షుల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ " నాడు తెల్లవారుతుండగా పక్షుల కిలకిల రాగాలతో పల్లెలు మేల్కొనేవని, ఎటు చూసినా పక్షుల రాగాలే... ఇంటి ముందు వేలాడదీసిన వరి గొలుకలు తింటూ.. పిచ్చుకలు సంగీతాన్ని వినిపించేవని, నేడు ఆ పరిస్థితి లేదని, రోజు రోజుకు వాతావరణం లో వచ్చే మార్పులతో పిచ్చుకల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, అంతరించే దశలో ఉన్న పిచ్చుకలతో పాటు ఇతర జీవులను రక్షించుకోలేకపోతే భవిష్యత్తు తరాలకు కనిపించకుండా పోయే ప్రమాదం ఉందని, పర్యావరణ పరిరక్షణకు పాటు పడకపోతే భవిష్యత్తు అంధకారమేనని, దీనిపై ప్రభుత్వాలు, పాలకులు, స్వచ్ఛంద సంస్థలు, పౌరులు స్పందించి పిచ్చుకల సంరక్షణ కోసం నడుం బిగించాల్సిన అవసరం ఉందని, సెల్ ఫోన్ సిగ్నల్స్ రేడియేషన్ అధికంగా ఉన్న ప్రాంతాల్లో పిచ్చుకలు మనుగడ సాగించలేవని పలు అధ్యయనాల్లో వెల్లడైందని, సెల్ ఫోన్ టవర్ల నుంచి వెలువడే విద్యుదయస్కాంత తరంగాలు పిచ్చుకలను తరిమేస్తున్నాయని, గాలి కాలుష్యం పెరిగిపోవడం వలన కూడా పిచ్చుకలు తమ సంతానోత్పత్తి సామర్థ్యాన్ని కోల్పోతున్నాయని, ఒకపక్క పంటలు పండే భూ విస్తీర్ణం తగ్గిపోవడం, మరొకపక్క ధాన్యపు పంటలలో, పండ్ల ఉత్పత్తిలో విచ్చలవిడిగా రసాయనాలు, క్రిమిసంహారక మందులు ఉపయోగించడం, అటువంటి ధాన్యాలను, పండ్లను ఆహారంగా తీసుకుంటున్న పక్షుల జాతులు అంతరించిపోతున్నాయని, కాలుష్యం, రేడియేషన్, చెట్లను నరికివేయడం మొదలైన వాటి కారణంగా భూతాపం పెరిగిపోయి పిచ్చుకల మనుగడనే ప్రశ్నార్థకంగా మారిందని, పరిమాణంలో చిన్న పక్షి పిచ్చుక అయినప్పటికీ ఆరోగ్యకరమైన పర్యావరణ వ్యవస్థకు పిచ్చుకలు ఎంతగానో సహకరిస్తున్నాయని, ఒకవైపు ఆవాసాలు కోల్పోయి, మరొకవైపు ఆహారం లభించక, ఎక్కడో వ్యవసాయ క్షేత్రాల్లో పంట గింజలు దొరికినా అవి విషతుల్యం కారణంగా పిచ్చుకల జాతి రోజురోజుకు అంతరించి పోతున్నదని, ప్రజలు వీలైనంత వరకు చిన్న చిన్న బియ్యం గింజలతో ఒక తొట్టిలో తాగునీరు పిచ్చుకలకు అందుబాటులో పెట్టి అంతరించిపోతున్న పిచ్చుకల జాతిని కాపాడుకోవాలని, పురుగుమందు వాడకాన్ని తగ్గించడం వంటివి కొంతవరకు పిచ్చుకల మడగడకు మేలు చేస్తాయని, పిచ్చుకలను కాపాడుకుంటూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడకపోతే భవిష్యత్తు అంధకారమేనని" పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉగాది వేడుకలు



**తిమ్మాపూర్ మార్చి 20 ( ప్రజాజ్యోతి )** తెలుగు సంవత్సరాది ఉగాది వేడుకలను గురువారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లోఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ ఎల్ఎండీ కాలనీలోని శ్రీ తాపాళ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు తిరునగిరి వెంకటాద్రి స్వామి, హర్షవర్ధన్, కిరణ్ కుమార్ వేద మంత్రోచ్ఛవాల మధ్య పరాభవనామ సంవత్సరపు పంచాంగ శ్రవణం ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జాతకానికి సంబంధించిన రాశీ ఫలాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ప్రజలంతా సుఖ శాంతులతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. ధాన్యానికి ప్రభుత్వ పరంగా మద్దతు ధర రావడం, మరో వైపు రైతు భరోసా, బోనస్ డబ్బుల చెల్లింపులతో రైతుల కళ్లలో ఆనందం వెల్లివిరుస్తున్నదని చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్ద సంఖ్యలో ఉద్యోగ నియామకాలు చేపట్టడంతో నిరుద్యోగ యువతీయువకులు ధీమాగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రజలకు మరింత మంచి జరగాలని, ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలు చేకూరాలని డాక్టర్ కవ్వంపల్లి ఆకాంక్షిస్తూ ప్రజలకు,కాంగ్రెస్ పార్టీశ్రేణులకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, తిమ్మాపూర్ ఎంపీడీవో మల్హోత్ర, తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, తిమ్మాపూర్, మానకొండూర్,శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారి రమేశ్,నందగిరి రవీంద్రచారి, గోపగోని బస్వయ్యగౌడ్, తిమ్మాపూర్ మండల మాజీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి,పార్టీ నాయకులు శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, గోపు మల్లారెడ్డి,గోగూరి నర్సింహారెడ్డి,తాళ్లపల్లి సంపత్ గౌడ్,మామిడి అనిల్ కుమార్, గంకిడి లక్ష్మారెడ్డి, మహాత్మానగర్ గ్రామ సర్పంచ్ పొన్నాల సంపత్,ఉప సర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి, కొత్త తిరుపతి రెడ్డి, బుధారపు శ్రీనివాస్, చింతల లక్ష్మారెడ్డి, చింతల తిరుపతిరెడ్డి, డాక్టర్ రాజశేఖర్ రెడ్డి,పులి రాము,రమేశ్,అనోద శ్రీనివాస్, మాచర్ల అంజయ్య,ఓదెలు యాదవ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, పెంచాల కిషన్ రెడ్డి,మీస సత్యనారాయణ,గొల్లెన కొమురయ్య, నాగిశెట్టి రాజయ్య, తోట శ్రీనివాస్, జువ్వాడి మదన్మోహన్ రావు, పులి రమేశ్, కాత మల్లేశం,గొట్టె మధు,నోముల అనిల్, ఎడ్ల శ్రీధర్ తోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు,నాయకులు పాల్గొన్నారు.


# మహిళా ల భద్రత పై ప్రత్యేక అవహగాహన

**షీ టీమ్ ఏ ఎస్ ఐ ప్రమీల**




**వేములవాడ,మార్చ్,20:ప్రజాజ్యోతి** వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో మహిళా ల భద్రత పై జిల్లా, షీ టీమ్, ఆధ్వర్యంలో, అవగహన వేధింపులు పట్ల విద్యార్థినిలు నిర్భయంగా షీ టీమ్ కి పిర్యాదు చేయాలి. సోషల్ మీడియాలో అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.మహిళ భద్రతపై విద్యాసంస్థలు,పని ప్రదేశాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు: జిల్లా షీ టీమ్. జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే సూచనల మేరకు జిల్లా షీ టీమ్ ప్రతి రోజూ విద్యాసంస్థలు, మహిళలు పని చేసే ప్రదేశాలను సందర్శిస్తూ గుడ్ టచ్ / బ్యాడ్ టచ్,ర్యాగింగ్,ఇవిటీజింగ్,పోక్సో చట్టం,షీ టీమ్ సేవలు,మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది.ఈకార్యక్రమంలో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలలను షీ టీమ్ బృందం ఈరోజు సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించి, వేధింపులకు గురైతే నిర్భయంగా షీ టీమ్ నెంబర్ 87126 56425 కు ఫిర్యాదు చేయాలని,నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని , ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని సూచించారు.సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులకు స్పందించకూడదని,గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవొద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐ ప్రమీల, రవి,సిబ్బంది శ్రీలత, ప్రియాంక, శ్రీనివాస్తో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కోతుల పరారుకు చింపాంజీ వేషధారణలో ఉపసర్పంచ్, వార్డ్ సభ్యుడు



**గంభీరావుపేట మార్చి 20 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రజలను తీవ్ర హింసల గురి చేస్తున్న కోతులను గ్రామం నుండి పారాదోలడానికి , మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి వార్డు సభ్యుడు చిలుక ప్రశాంత్ లు కలిసి చింపాంజీ వేషాధారణలో శుక్రవారం రోజున విన్నుతనముగా ఆయా వార్డులలో తిరుగగా . వారి చింపాంజీ వేషాధారణ చూసి కోతులు కొన్ని చోట్ల నుండి మరొక చోటికి పరుగులు తీసాయి. సమష్టి కృషితో ఒకే సారి 16 వార్డులలో ఈ విదంగా చేసినట్లుయితే కొంత మేరకు గ్రామంలో కోతుల నివారణ చేయవచ్చని ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు చిలుక ప్రశాంత్ తెలిపారు.



## చెన్నకేశవస్వామి రథోత్సవం

- ఉగాది సందర్భంగా భక్తులకు దర్శనమిచ్చిన స్వామి
- మంగళ హారతులతో స్వాగతం పలికిన భక్తులు



**కోనరావుపేట, మార్చి.20(ప్రజా జ్యోతి)** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని చెన్నకేశవ స్వామి రథాన్ని ఆలయ అర్చకులు ఊరేగించారు. గురువారం కోనరావుపేట మండలంలోని సుద్దాల గ్రామంలో చెన్నకేశవస్వామి ప్రతంపై పురవీధుల గుండా ఊరేగించారు. స్వామివారికి మంగళహారతులతో భక్తులు స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ప్రతి ఏటా పండుగా సందర్భంగా భక్తుల కోసం స్వామివారు ఊరేగింపుగా మంగళ వాయిద్యాల మధ్య రథంపై బయలుదేరుతారు. ఇందులో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య,సర్పంచ్ కుంటెల్లి నాగరాజ్, ఉప సర్పంచ్ సాయి, ఆలయ అర్చకులు లక్ష్మయ్య, కిష్టయ్య, చక్రపాణి, వేణు, వార్డు సభ్యులు ఉన్నారు.

## దేవాదాయ శాఖను విస్మరించిన ప్రభుత్వం

- జనసేన పార్టీ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి



**కరీంనగర్ టౌన్,మార్చి 20 (ప్రజాజ్యోతి )** తెలంగాణ బడ్జెట్లో దేవాదాయ శాఖకు నిధులు కేటాయించకపోవడంపై జనసేన పార్టీ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ దేవాదాయ శాఖను విస్మరించిందని ఆరోపించారు. ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్లో మైనారిటీలకు రూ.3,769 కోట్లు కేటాయించగా, దేవాదాయ శాఖకు నిధులు లేకపోవడం ప్రభుత్వ వైఖరిని బట్టబయలు చేస్తోందన్నారు.హిందూ దేవాలయాల ఆదాయాన్ని ఇతర శాఖలకు మళ్లించడం ద్వంద్వ విధానానికి నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అనేక దేవాలయాలు కనీస అవసరాలకు కూడా నిధుల లేమితో ఇబ్బందులు పడుతున్నాయని, వాటి అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించలేదన్నారు. మైనారిటీలకు హజ్ యాత్ర, మసీదులు, దర్గాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ దేవాదాయ శాఖను నిర్లక్ష్యం చేయడం ఓటు బ్యాంకు రాజకీయాల భాగమని విమర్శించారు.దేవాదాయ శాఖకు ప్రత్యేక నిధులు కేటాయించాలని, దేవాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## గ్రూప్ వన్ సాదించిన శివకుమార్ను సన్మానించిన ఎమ్మెల్యే



**ఇల్లంతకుంట మార్చి 20(ప్రజా జ్యోతి)** రాష్ట్రంలోని అత్యున్నత పదవి గ్రూప్ 1 లో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామానికి చెందిన బత్తుల శివ కుమార్ డీఎస్పీ గా ఎంపికై ట్రైనింగ్ ముగించుకొని మొదటిసారి జిల్లాకు విచ్చేసిన సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యంను కరీంనగర్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసినారు. ఈ సందర్భంగా చొప్పదండి శాసన సభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా మేడిపల్లి సత్యం బత్తుల శివ ని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేసి యువత శివకుమార్ ని ఆదర్శంగా తీసుకొని కృషి పట్టుదలతో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు

## శ్రీరామనవమి ఏర్పాట్లపై ఈవో సమీక్ష



**వేములవాడ,మార్చ్,20:ప్రజాజ్యోతి** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో 27-03-2026 శుక్రవారం జరగబోయే శ్రీరామనవమి కళ్యాణోత్సవం ఏర్పాట్లలో భాగంగా, ఈరోజు ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి ఆలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. దర్శనం, తాగునీరు, ప్రసాదం, పార్కింగ్, భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. భక్తులు సౌకర్యవంతంగా స్వామివారిని దర్శించుకునేలా సమన్వయంతో పని చేయాలని ఈవో పేర్కొన్నారు.


# ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కు ప్రభుత్వ విప్ రావడంతో సంబరాలు

- బాణసంచా, స్వీట్లు పంపిణీతో కాంగ్రెస్ శ్రేణుల ఆనందోత్సాహం




**ఇల్లందకుంట, మార్చి 20 (ప్రజాజ్యోతి):** తెలంగాణ పీసీసీ ఉపాధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌కు విప్ బాధ్యతలు రావడంతో ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు. కరీంనగర్ జిల్లా ఫిషర్‌మెన్ చైర్మన్ బండి మల్లేష్ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను గుర్తించి ఉన్నత స్థానాలకు తీసుకెళ్తుందని పేర్కొన్నారు. బల్మూరి వెంకట్ పార్టీ కోసం ఎన్నో కష్టకాలాల్లో పని చేశారని, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా కార్యకర్తలకు అండగా నిలిచి పలు పోరాటాలు నడిపారని గుర్తుచేశారు. గడ్డివానిపల్లి సర్పంచ్ గడ్డి శ్రీనివాస్, వంగ రామకృష్ణ మాట్లాడుతూ, రానున్న రోజుల్లో బల్మూరి వెంకట్‌కు రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని ఉన్నతమైన పదవులు ఇవ్వాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అదే సమయంలో మండలంలోని సీనియర్ నాయకులు, కార్యకర్తలను హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బండి మల్లేష్ (ఫిషర్‌మెన్ చైర్మన్, కరీంనగర్ జిల్లా), వంగ రామకృష్ణ, సర్పంచ్ గడ్డి శ్రీనివాస్, ఉప సర్పంచ్ అరెల్లి రమేష్, గుండారపు సాయికుమార్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మంకు ఐలయ్య, ధంసాని కిరణ్, పెద్ది అభి, జక్కు కుమార్, పరకాల విజయ్ తదితరులు పాల్గొన్నారు

## రాజిరెడ్డి పిల్లలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ పరామర్శ



**ఎల్లారెడ్డిపేట 20 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన బిజెపి నాయకులు చందుపట్ల రాజిరెడ్డి గత మంగళవారం మరణించిన విషయం తెలుసుకొని కేంద్ర హోమ్ సహాయ మంత్రి బండి సంజయ్ ఎల్లారెడ్డిపేటలో శుక్రవారం రాజు రెడ్డి కుటుంబ సభ్యులు, పిల్లలతో మాట్లాడి మనోధైర్యాన్ని కల్పించాడు. ధైర్యంగా ఉండాలని కూతురు సాత్విక రెడ్డిని, కుమారుడు అక్షిత్ రెడ్డిలతో మాట్లాడి మనోధైర్యంతో ఉండాలని మాట్లాడారు. ఢిల్లీ నుండి రాగానే ఇంటికి వచ్చి మిమ్మలను కలుస్తానని అన్నారు.

## పాత్రికేయుని కుటుంబానికి మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి పరామర్శ



**కాల్వ శ్రీరాంపూర్ మార్చి 20 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .మొట్లపల్లి. గ్రామానికి చెందిన. పాత్రికేయుడు జిలకర రమేష్ తండ్రి . జిలకర లింగయ్య.ఇటీవల మృతి చెందాడు .మృతుడి కుటుంబాన్ని .మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. మాజీ జెడ్పిటిసి లంక సదయ్య లు. శుక్రవారం రోజున పరామర్శించి సంతాపం వెలబుచ్చారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు .గా జన వీణ సదయ్య. మాజీ సర్పంచ్ కోమల మల్లమ్మ. కాంగ్రెస్ పార్టీ నాయకులు. శ్రీపతి రాజ్ కుమార్. గాదర్ల శ్రీనివాస్. తదితరులు ఉన్నారు.

## రంజాన్ పండుగ ఏర్పాట్లు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**వేములవాడ,మార్చ్,20:ప్రజాజ్యోతి:** రంజాన్ పండుగ సందర్భంగా వేములవాడ పట్టణంలోని ఈద్గా వద్ద మున్సిపల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ప్రార్థనలకు వచ్చే ముస్లిం సోదర సోదరీమణులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, శుభ్రత, లైటింగ్, పార్కింగ్ వంటి అన్ని వసతులను సమకూర్చుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, స్థానిక 10 వార్డు కౌన్సిలర్ సిరిగిరి సంగీత శ్రీకాంత్ తో కలిసి ఈద్గా వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడి సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చి, అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, రంజాన్ పర్వదినం సామరస్యానికి, సోదరభావానికి ప్రతీక అని తెలిపారు. పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు సఖ్యతతో కలిసి ఈ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదర సోదరీమణులు ప్రశాంతంగా, ఆనందంగా పండుగ జరుపుకునేందుకు మున్సిపాలిటీ తరపున అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, అందరికీ శాంతి, సౌభాగ్యం, ఆరోగ్యం కలగాలని కోరుకున్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తో పాటు కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## 24న క్రీడా పాఠశాల ప్రవేశాలకు ఎంపిక పోటీలు



**సుల్తానాబాద్, మార్చి 20: (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మండల స్థాయి క్రీడా పాఠశాలలో 4వ తరగతి ప్రవేశాల కోసం ఎంపిక పోటీలు ఈ నెల 24వ తేదీన ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని ఎం.ఆర్.సి కేంద్రంలో వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎంపిక పోటీల్లో పాల్గొనే విద్యార్థులు ప్రస్తుతం 3వ తరగతి చదువుతూ ఉండాలని, 2017 సెప్టెంబర్ 1 నుంచి 2018 ఆగస్టు 31 మధ్య జన్మించి ఉండాలని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని, అవసరమైన ధ్రువపత్రాలతో ఈ నెల 24న ఉదయం 8 గంటలకు హాజరు కావాలని సూచించారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు మార్చి 28 నుంచి ఏప్రిల్ 1 వరకు జరిగే పెద్దపల్లి జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులు డి.సంధ్యారాణి, సి.హెచ్.శ్రీవాణి, ఆసియా, టి.ప్రణయ్, జి.వెంకటేష్, ఏ.సరోజ తదితరులు పాల్గొన్నారు. మరిన్ని వివరాల కోసం 9494721982, 991278364, 9618336976, 9959779827 ఫోన్ నంబర్లను సంప్రదించాలని అధికారులు తెలిపారు.

# అనాథాశ్రమంలో సామూహిక జన్మదిన వేడుకలు




**జమ్మికుంట, మార్చి20 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి లోని స్పందన అనాథ శరణాలయంలో ఉగాది పండుగ నేపథ్యంలో సామాజిక కార్యకర్త అంబాల రజినీకాంత్ ఆధ్వర్యంలో సామూహిక జన్మదిన వేడుకలు నిర్వహించారు.. ప్రతి ఏడాదిలాగే ఈ సంవత్సరం పిల్లలందరికీ సామూహిక జన్మదిన వేడుకలు నిర్వహించి కేక్ కట్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రజినీకాంత్ పిల్లలతో కలిసి ఉగాది పచ్చడి తాగి, బక్షాలు పంచి వారితో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా రజినీకాంత్ మాట్లాడుతూ... కొత్త తెలుగు సంవత్సరంలో అందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని, రైతులకు పంటలు పుష్కలంగా పండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వోల్లాల శ్రీకాంత్, మేడగొని భరత్, మిడిదొడ్డి సాయిరాం, కల్లపెల్లి రాకేష్, తాళ్లపెల్లి రాకేష్, అభి పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఉగాది వేడుకలు



**కొనరావుపేట, మార్చి.20(ప్రజాజ్యోతి):** కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉగాది పర్వదినం సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచాంగ శ్రవణం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వేద పండితులు శ్రీ మరగంటి వేదాంతచారి ,శ్రీనివాసచారి ,చేత శ్రీ పరాభావ నామ సంవత్సర నూతన పంచాంగ శ్రావణం నిర్వహించారు. ఈ సందర్భంగా పండితులు నూతన సంవత్సర రాశి ఫలాలు మరియు కాలమానస్థితిగతులను ప్రజలకు వివరించారు. ఈ నూతన సంవత్సరంలో రైతన్నలకు వ్యాపారస్తులకు మరియు ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని ప్రతి ఒక్కరి జీవితం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, హనుమాన్ దీక్ష పరులు, రైతులు, గ్రామ ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న జమ్మికుంట మున్సిపల్ ఛైర్మన్



**ఇల్లందకుంట, మార్చి 20(ప్రజాజ్యోతి)** ఇల్లందకుంట మండల పరిధిలోని శ్రీరాములపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన చిన్నారుల పుట్టినరోజు వేడుకలు ఆనందోత్సాహాల మధ్య సాగాయి. గ్రామానికి చెందిన చిలుక పవన్–మానస దంపతుల కుమారులు ఆయన్ష్, శ్రేయాన్ష్‌ల మొదటి పుట్టినరోజు వేడుకలకు మున్సిపల్ ఛైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులను ఆశీర్వదిస్తూ వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులను అభినందిస్తూ, ఇలాంటి ఆనంద వేడుకలు కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్లు చింతల శ్రీనివాస్, అజయ్ రావు, మాజీ సర్పంచ్ మొగిలి, సాగర్ రెడ్డి తదితరులు పాల్గొని చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు

## విప్ప పదవి ఇవ్వడం పట్ల సంబరాలు



**కాల్వ శ్రీరాంపూర్ మార్చి 20 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని .అంబేద్కర్ విగ్రహం సమీపంలో .ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుకు. ప్రభుత్వ విప్పు పదవి ఇవ్వడం పట్ల .కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో. శుక్రవారం రోజున .సంబరాలు జరుపుకున్నారు .స్వీట్లు పంచి బాణాసంచ పేల్చారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీహెచ్‌సి డీఎంహెచ్‌ఓ ఆకస్మిక తనిఖీ

- **భక్తులకు ఇబ్బందులు లేకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి**
- **మందుల సరఫరాలో అంతరాయం ఉండకూడదు: డాక్టర్ వెంకటరమణ**



**ఇల్లంతకుంట, మార్చి 20 (ప్రజాజ్యోతి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ శుక్రవారం ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ వివిధ విభాగాలను సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వ్యాక్సిన్ రూమ్, ఫార్మసీ విభాగం, ల్యాబ్‌లు, లేబర్ రూమ్‌లను సందర్శించి అక్కడి సదుపాయాలు, రికార్డులు, మందుల నిల్వలను పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకొని సిబ్బందితో మాట్లాడారు. అసాంక్రమిక వ్యాధుల నియంత్రణ కార్యక్రమాన్ని మరింత పటిష్టంగా అమలు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. గ్రామీణ స్థాయిలో ప్రజలకు ఆరోగ్య సేవలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మందుల సరఫరాలో అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇటీవల జరుపుకుంటున్న శ్రీరామనవమి పర్వదినం నేపథ్యంలో ఇల్లందకుంటకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని అన్నారు. అవసరమైన ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని వైద్యాధికారులు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఆసుపత్రిలో పరిశుభ్రత, రోగులకు అందుతున్న సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అత్యవసర సేవలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేలా చూడాలని సూచించారు. ఈ తనిఖీలో వైద్యాధికారులు డాక్టర్ మధుకర్, డాక్టర్ తులసీదాస్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కార్యాలయం సిహెచ్‌ఓ సదానందం, జిల్లా ఆరోగ్య విద్యాధికారి పంజాల ప్రతాప్, శ్యామల, సుమతి, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న ఇల్లందకుంట ఆలయ ఛైర్మన్



**ఇల్లందకుంట, మార్చి 20 (ప్రజాజ్యోతి):** మానవత్వానికి ప్రతీకగా నిలుస్తూ ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆలయ ఛైర్మన్ ఇంగిలే రామారావు ఆదర్శనీయమైన సేవా కార్యక్రమం చేపట్టారు. ఆలయంలో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందికి చీరలు పంపిణీ చేసి వారి పట్ల తన ఆప్యాయతను, బాధ్యతను చాటుకున్నారు. అపర భద్రాద్రిగా ఖ్యాతి గాంచిన ఈ పవిత్ర క్షేత్రంలో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమం సాదాసీదాగా జరిగినప్పటికీ, అందులో నిక్షిప్తమైన మానవతా విలువలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఆలయంలో సేవలందిస్తున్న ఐదు మంది మహిళా సిబ్బందికి రామారావు తన సొంత ఖర్చుతో కొనుగోలు చేసిన నాణ్యమైన చీరలను అందజేశారు. ఈ సందర్భంగా మహిళా సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ ఛైర్మన్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ఇంగిలే రామారావు మాట్లాడుతూ, "శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి చిన్న కానుకగా చీరలు అందించడం జరిగింది. ఆలయ అభివృద్ధికి, రోజువారీ కార్యక్రమాల నిర్వహణకు సిబ్బంది చేస్తున్న సేవలు అమూల్యమైనవి. వారి సేవలను గుర్తించి ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని అన్నారు. మహిళా సిబ్బంది సంక్షేమంపై తాను ఎల్లప్పుడూ దృష్టి సారిస్తానని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. దేవస్థానంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తలు గోడిశాల పరమేష్, నారాయణ రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి తరలిరండి

- **రైతుల కోసం ప్రతి మండలంలో బస్సుల ఏర్పాట్లు**
- **సహాయ వ్యవసాయ సంచాలకులు సునీత**



**జమ్మికుంట, మార్చి20 ( ప్రజాజ్యోతి ):** సిద్దిపేట జిల్లా నార్మెట్లలో ఆయిల్పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవంతో పాటు సుమారు 150 స్టాళ్లను వీక్షించేందుకు హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రతి మండలం నుంచి బస్సులు ఏర్పాటు చేసినట్లు సహాయ వ్యవసాయ సంచాలకులు సునీత తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం జరగనుందని తెలిపారు. ఈ కార్యక్రమం భాగంగా మార్చి 21, 22 తేదీలలో నార్మెట్ల గ్రామంలో సుమారు 150 స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ స్టాళ్లలో ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాలు, సాగు విధానాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం రైతులకు పరిచయం చేయబడనున్నాయి. రైతుల సౌకర్యార్థం హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లంతకుంట, సైదాపూర్ మండలాల నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. మార్చి 21న ప్రతి మండలం నుంచి ఒక బస్సు ఉదయం 7 గంటలకు నిర్దేశిత ప్రదేశాల నుంచి బయలుదేరనుంది. మార్చి 22న ప్రతి మండలం నుంచి నాలుగు బస్సులు కార్యక్రమ స్థలానికి చేరేలా చర్యలు తీసుకున్నారు. బస్సుల ప్రయాణ మార్గాల వివరాలను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి తెలుసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యే రైతులకు భోజన సదుపాయం కూడా కల్పించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధునిక వ్యవసాయ పద్ధతులను తెలుసుకోవాలని అధికారులు కోరుతున్నారు..

## పంచాయతీ కార్యాలయ భవనం ప్రారంభం



**కథలాపూర్, మార్చి 20(ప్రజాజ్యోతి):** మండలంలోని రాజారాం తండాలో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని గురువారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యేకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. కార్యాలయం వద్ద శిలాఫలకాన్ని ఆవిష్కరించి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యాలయ భవనం నిధులు మంజూరు గ్రామాభివృద్ధి పట్ల ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శమని, నూతన భవనం ద్వారా పరిపాలన సేవలు వేగంగా, పారదర్శకంగా అందుబాటులోకి వస్తాయని గ్రామాభివృద్ధి కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో సర్పంచులు ఆకుల సుజాత రాజేంధర్, తిరుపతి నాయక్, ఏఎంసీ చైర్మన్ పూండ్ర నారాయణరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజీం, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు న్యావనంది శేఖర్, జిల్లా మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడు చెదలు సత్యనారా యణ, మాజీ సర్పంచ్ బైర హేమలతమల్లేశ్, పులి హరిప్రసాద్, మహిళా స్వశక్తి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## మేడిపల్లిలో ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన సర్పంచ్ మకిలి దాసు

**మేడిపల్లి,మార్చి 20 ప్రజా జ్యోతి** పవిత్ర రంజాన్ మాసం చివరి రోజా సందర్భంగా మేడిపల్లి మండల కేంద్రంలో సర్పంచ్ మకిలి దాసు ఆధ్వర్యంలో గ్రామ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మిత్రులతో కలిసి సర్పంచ్ ఇఫ్తార్‌లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోపారపు అర్జున్, బీఆర్ఎస్ పార్టీ మేడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దేశవేని కృష్ణ,ఆర్మూర్ హరీష్, మోతే చారి,డబ్బా బాబు గౌడ్, ఎండీ అన్సర్,తోపారపు నవీన్, బంద్ర అనిల్,ఆర్మూరి వంశీ తదితరులు పాల్గొన్నారు



# గంగిరెద్దుల కాలనీని దత్తత తీసుకున్న చైల్డ్ రైట్స్ కమిషన్ సభ్యురాలు చందన





**వేములవాడ ,మార్చి20:ప్రజాజ్యోతి** మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మార్గదర్శకత్వంలో, తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మర్రిపల్లి చందన అధ్యక్షతన గంగిరెద్దుల కాలనీని చైల్డ్ ఫ్రెండ్లీ కాలనీగా అభివృద్ధి చేయడానికి ప్రత్యేక చర్యలు ప్రారంభించబడినవి. ఈ కార్యక్రమంలో భాగంగా మర్రిపల్లి చందన గంగిరెద్దుల కాలనీని దత్తత తీసుకుని కాలనీలోని పిల్లలకు మెరుగైన విద్య, ఆరోగ్యం మరియు రక్షణ సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించారు. బాల్య వివాహాలు, బాల కార్మికత్వం మరియు భిక్షాటన నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి ప్రతి పిల్లవాడు తప్పనిసరిగా పాఠశాలకు హాజరు కావాలని సూచించారు. అదనంగా కాలనీలో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీని బలోపేతం చేసి పిల్లల సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కాలనీవాసులతో సమావేశమై పిల్లల విద్యా స్థితిగతులు మరియు ఆధార్ నమోదు పై సమీక్ష నిర్వహించారు. ఆధార్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. ఇక రుద్రంగి గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలను సందర్శించి, అందిస్తున్న సేవలు, పౌష్టికాహారం మరియు శిశు సంరక్షణపై సమీక్ష నిర్వహించి, సేవల నాణ్యతను మెరుగుపరచడానికి అవసరమైన సూచనలు చేశారు. అలాగే రుద్రంగి మండలంలోని మానలా ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించి మౌలిక వసతులు మరియు తాగునీటి సరఫరా పై ఆరా తీశారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. కేజీబీవీ స్కూల్, రుద్రంగి సందర్శించి, విద్యార్థుల భోజన సదుపాయాలు మరియు ఇతర సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సనుగుల గ్రామ సర్పంచ్ బి. లావణ్య, ఉప సర్పంచ్ ఎస్. స్వామి, జిల్లా సంక్షేమ అధికారి పి. లక్ష్మీరాజం, చందుర్తి మండల ఎంపీడీవో శ్రీమతి రాధా, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కవిత, హైస్కూల్ హెడ్ మాస్టర్ సత్యనారాయణ, ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ కె. ముఖేష్, కేజీబీవీ ఎస్.వో, రుద్రంగి, అంగన్వాడీ టీచర్లు, ఇతర శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# చెట్లు నరకడం హత్యకన్నా ఘోరం

**- ఈత చెట్లు కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి**

**- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేష్ గౌడ్**



**కథలాపూర్, మార్చి 20(ప్రజాజ్యోతి):** ఈత చెట్లను కూల్చివేసి తమ ఉపాధిని తెబ్బతీసిన వారిపై చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం సంఘం జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. గీత కార్మికులతో కలిసి ధ్వంసమైన చెట్లను పరిశీలించారు. రెక్కాడితే డొక్కాడని గౌడ కులస్థుల జీవనాధారాన్ని బొమ్మెన గ్రామానికి చెందిన పట్టా భూమి సర్వే నెం.59/1 లో కొంతమంది వ్యక్తులు శుక్రవారం ఉదయం వేళల్లో సుమారు 300 ఈత చెట్లను అకారణంగా తొలగించారని, చెట్లు నరకడం హత్యకన్నా ఘోరమని వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో, ఎస్ఐలకు గౌడ సంఘం సభ్యులతో కలిసి వేర్వేరుగా ఫిర్యాదు చేశారు. గౌడ సంఘం సభ్యులు లస్మయ్య, లింగన్న, గంగాధర్, నడ్పి అంజయ్య, మల్లయ్య తదితరులు ఉన్నారు.

**ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎక్సైజ్ సిఐ**



బొమ్మెనలో ఈత చెట్లను ధ్వంసం చేశారన్న సమాచారం మేరకు ఎక్సైజ్ శాఖ సిఐ సందీప్ రెడ్డి ఘటన స్థలాన్ని పరిశీలించారు.సంఘటన స్థలాన్ని సందర్శించిన ఆయన, ఈత చెట్లను నరికివేయడం వెనుక ఉన్న కారణాలపై ఆరా తీశారు. స్థానికులతో మాట్లాడి వివరాలు సేకరించి వివరాలు పంచనామా నిర్వహించారు. బాధ్యులపై ఫిర్యాదు బాధ్యులపై మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# వంద శాతం ఆస్తిపన్ను వసూలే లక్ష్యం

చైర్మన్ పుల్కం రాజు.



**వేములవాడ,మార్చ్,20:ప్రజాజ్యోతి** పట్టణాభి వృద్ధికి పన్నులు చెల్లించి సహకరించండి: వేములవాడ ప్రజలకు మున్సిపల్ చైర్మన్ విజ్ఞప్తి.వేములవాడ మున్సిపాలిటీలో పన్నుల వేట: ప్రత్యేక బృందాలతో క్షేత్రస్థాయిలోకి అధికారులుప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఈ నెలాఖరుతో ముగియనున్న నేపథ్యంలో, మున్సిపాలిటీకి రావాల్సిన ఆస్తిపన్ను బకాయిలను వంద శాతం వసూలు చేయాలని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. మార్చి నెలాఖరు సమీపిస్తున్నందున నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు.ప్రతిరోజూ ఉదయమే ప్రత్యేక బృందాలుగా ఏర్పడి క్షేత్రస్థాయికి వెళ్లి పన్నులు వసూలు చేయాలని, ఎక్కడైనా జాప్యం జరిగితే సహించేది లేదని స్పష్టం చేశారు. పన్నుల వసూళ్ల సమయంలో అధికారులు, సిబ్బంది ప్రజలతో అత్యంత మర్యాదగా వ్యవహరించాలని, అదే సమయంలో పన్నులు చెల్లించడం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. పట్టణ అభివృద్ధికి పన్నులే ప్రధాన వనరులని, ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆస్తిపన్ను వసూళ్ల ప్రక్రియలో పాలకవర్గ సభ్యులు కూడా అధికారులకు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ఒకవేళ వసూళ్లలో ఎవరైనా అధికారులు లేదా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని చైర్మన్ హెచ్చరించారు. ముఖ్యంగా మొండి బకాయిదారుల విషయంలో కచ్చితంగా వ్యవహరించాలని, పన్నులు చెల్లించని పక్షంలో మున్సిపల్ చట్టం ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మేనేజర్ సంపత్ రెడ్డి, AE అనన్య, శానిటేషన్ ఇన్స్పెక్టర్ సుకుమార్, వార్డ్ ఆఫీసర్స్, బిల్ కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## భూమి పూజ



**చిగురుమామిడి/మార్చి 20(ప్రజా జ్యోతి)** చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బరిగెలపల్లి లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి ఆలయం నిర్మాణం కోసం శుక్రవారం భూమి పూజ చేశారు ఇట్టి భూమి పూజ కార్యక్రమానికి మూడు గ్రామాల సర్పంచ్ లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. గాగి రెడ్డి పల్లె సర్పంచ్ సన్నీల కవిత వెంకటేష్ మాట్లాడుతు ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ప్రత్యేక భూమి పూజ కార్యక్రమానికి కమిటీ సభ్యులు గ్రామస్తులు భక్తుల మధ్య వేద మంత్రోచ్చరణల మధ్య ఈ పవిత్ర కార్యక్రమం జరుపుకోవడం చాలా సంతోషం ఇట్టి ఆలయానికి గ్రామ పెద్దల సహాయ సహకారాల తో ఆలయాన్ని సంవత్సరకాలం లో పూర్తి చేసుకోవాలని అన్నారు.పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుతూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు గునుకుల మధుసూదన్ రెడ్డి, కటం సంపత్ రెడ్డి, ముదిరాజ్ సంఘం ఆలయ కమిటీ అధ్యక్షులు బరిగెల వెంకటయ్య చిన్న కొమురయ్య ,ముదిరాజ్ సంఘం సొసైటీ అధ్యక్షులు గట్టు శ్రీనివాస్ కార్యదర్శి కూన ముత్తయ్య వార్డు మెంబర్స్ మంద శ్రీనివాస్ , వెంకటేశం గౌడ్ అన్నవేణి శ్రీనివాస్,కమిటీ సభ్యులు రాజు, బాబు, శ్రీనివాస్ లచ్చయ్య ,బాలయ్య ,రాజయ్య ,అఖిల్,సదానందం ,ప్రశాంత్ ,తిరుపతిరెడ్డి ,పరశురామ్ గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్



**గంభీరావుపేట మార్చి 20 (ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండలం అధ్యక్షులు కోడే రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున లింగన్నపేటలో ప్రసక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి విచ్చేసి కార్యకర్తలను నాయకులను ఉద్దేశించి పార్టీ యొక్క విశిష్టత గురించి వివరించారు. ప్రశిక్షణ తరగతుల మండల ఇంచార్జ్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారం సంతోష్ రెడ్డి బూతు నిర్మాణం కోసం వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ ప్రసాద్ రెడ్డి మండల సర్పంచులు ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు .రాచర్ల బొప్పాపూర్ భూసరిహద్దులు గుర్తించండి.... తాసిల్దార్ కి వినతి పత్రం.... ఎల్లారెడ్డిపేట మార్చి 20( ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండల లోని రాచర్ల బొప్పాపూర్ గ్రామ పంచాయతీకి సంబంధించిన సరిహద్దు గుర్తింపు నిర్ణయించాలని కోరుతూ రాచర్ల బొప్పాపూర్ నూతన పాలకవర్గం స్థానిక ఎల్లారెడ్డిపేట తాసిల్దార్ కి వినతి పత్రం అందించారు. భూ సరిహద్దు సమస్య వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పాలకవర్గానికి ఇబ్బందిగా మారిందని తొందరలో సమస్యను పరిష్కరించాలని తాసిల్దార్ను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి కొండాపురం వెంకటరెడ్డి వార్డు సభ్యులు కొత్త ప్రసాదరావు, చల్లా పద్మా రెడ్డి ,బొమ్మన వేణి వెంకటేశు, బిఆర్ఎస్ నాయకులు ఇల్లెంద్ర శ్రీనివాస్ రెడ్డి ,ఏలూరు శ్రీనివాస్, శ్రీ బాబులు పాల్గొన్నారు .

## ఘనంగా "ఉగాది" కవి సమ్మేళనం



**రామగిరి, మార్చి 20 (ప్రజాజ్యోతి) :** పెద్దపల్లి జిల్లా ట్రినిటీ మహిళ డిగ్రీ కళాశాలలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా ఉదయ సాహితి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించారు. ఉదయ సాహితి అధ్యక్షులు దాస్యం లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్నేహ సాహితీ అధ్యక్షులు ఏలేశ్వరం వెంకటేష్, విరసం అధ్యక్షులు వేల్పుల నారాయణ, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులు నూనె రాజేశం, ఉక్కెల ఉషశ్రీ పాల్గొన్నారు. తూమ్ నర్సయ్య వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ సమ్మేళనంలో కవులు ఉగాది ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా తమ కవితలను వినిపించారు. అనంతరం పాల్గొన్న కవులందరినీ శాలువాలతో, ప్రశంసాపత్రాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూనె రాజేశం తన కవితను ఆలపించగా, ఆయనను దాస్యం లక్ష్మయ్య, ఏలేశ్వరం వెంకటేశ్, వేల్పుల నారాయణ, ఉక్కెల ఉషశ్రీ తదితరులు ఘనంగా సన్మానించారు.

## నవోదయ ఫలితాలలో మెరిసిన కృష్ణవేణి చాంప్స్



**రామగిరి మార్చి 20 (ప్రజాజ్యోతి) :** 2026-27 విద్యా స వత్సరానికి జవహర్ నవోదయ విద్యాలయ 6వ తరగతి ప్రవేశ పరీక్షలో అర్హత సాధించి సీట్లు పొందిన కృష్ణవేణి చాంప్స్ విద్యార్థులు బోడిగే ప్రజ్ఞయ, గరిగంటి మురారి, బాలసాని హార్దిక్‌లను పాఠశాలకరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవోదయ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించడం సాధారణ విషయం కాదని, దీని కోసం క్రమశిక్షణతో కష్టపడి చదవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించి తమ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చిన ఈ విద్యార్థులను వారు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ బాబు, రంజిత్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేషనల్ అవార్డు గ్రహీతకు సన్మానం



**ధర్మారం,మార్చి20(ప్రజా జ్యోతి న్యూస్):** నేషనల్ అవార్డు గ్రహీత సుంచు మల్లేశంకు శాలువాతో ఘనంగా సన్మానం,మండల కేంద్రంలో దళిత బహుజనుల ఆధ్వర్యంలో డా.బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత సుంచు మల్లేశంను శాలువాతో ఘనంగా సన్మానించి,అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన సమాజానికి అందించిన సేవలను,దళిత బహుజనుల అభ్యున్నతికి చేసిన కృషిని నాయకులు ప్రశంసించారు.మల్లేశం ఇంకా సమాజ సేవలో ముందుండి పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పెర్కాబానేష్,చొప్పదండి మల్లేశం,ఇరుగురాల రాజానర్సు,బొల్లి నందయ్య, నాయి బ్రాహ్మణ సేవాసంఘం నియోజకవర్గ ఇంచార్జి అమరపెల్లి నారాయణ, బి.ఆర్.ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం నాయకులు నూనె వెంకటనర్సు,ఇరుగురాల స్వామి,సుంచు స్వామి, బొల్లి రాజయ్య,ఇరుగురాళ్ల శంకర్, లక్ష్మణ్,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.గ్రామస్థులు, అభిమానులు హాజరై మల్లేశంకు శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమం సాదరంగా,ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది.

# బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలి

- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు
- జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్
- బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశం




**ఇల్లందకుంట, మార్చి 20 (ప్రజాజ్యోతి):** అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఈ నెల 27 నుండి ప్రారంభమయ్యే శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెల 27 నుంచి ఏప్రిల్ 7 వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై శుక్రవారం ఇల్లందకుంట తహసీల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ శ్రీరామనవమి సందర్భంగా వేలాదిగా భక్తులు తరలి వచ్చే అవకాశమున్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మంచినీటి సదుపాయం, పారిశుద్ధ్యం, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎండాకాలం నేపథ్యంలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఆర్ అండ్ బి శాఖ రహదారుల మరమ్మతులు చేపట్టి, అవసరమైన చోట్ల బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ శాఖ ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి, విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీసు శాఖ ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసి, పార్కింగ్ ప్రాంతాల్లో బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల నిర్వహణకు కలెక్టర్ నిధుల నుంచి రూ.10 లక్షలు కేటాయించాలని కోరారు. జమ్మికుంట మిల్లర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ముఖ్యమైన కళ్యాణం, రథోత్సవం రోజుల్లో ఇల్లందకుంటలో వైన్ షాపులను మూసివేయాలని అధికారులకు సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీసీపీ వెంకటరమణ, ఆర్డీవో రమేష్, ఏసీపీ మాధవి, దేవాదాయ శాఖ ఏసీ సుప్రియ, ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు, ఈవో కందుల సుధాకర్, తహసీల్దార్ భాస్కర్, ఎంపీడీవో పుల్లయ్య, సీఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ క్రాంతికుమార్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్(దిలీప్)కమిషనర్లు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## సర్పంచ్ సన్మానించిన పాత్రికేయులు



**ధర్మారం,మార్చి20:(ప్రజా జ్యోతి):** ధర్మారం మండలం బొమ్మారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ దార రాజకుమార్ ను టి.యు.డబ్ల్యూ.జె (ఐ జె యు )అధ్యక్షులు ఏనుగు తిరుపతిరెడ్డి అధ్వర్యంలో పాత్రికేయులు శాలువాతో శుక్రవారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో పెద్దపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం స్వామి రెడ్డి, కొత్తపల్లి శ్రీనివాస్,గూడూరి లక్ష్మణ్,గాండ్ల స్వామి,సీగిరి మల్లేష్,ఎంపల్లి ప్రవీణ్, సుంచు మల్లేశం,మదన్ మోహన్,ఎదుల్ల ప్రభాకర్,టి. మధుకర్,మగ్గిడి దీపక్, ఆశన వేణి రాజకుమార్ లు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం మండల అధ్యక్షుడిగా కుంభాల సుధాకర్ రెడ్డి



**ఎల్లారెడ్డిపేట 20 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండల రెడ్డి సంఘం అధ్యక్షుడిగా కుంభాల సుధాకర్ రెడ్డి ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .అధ్యక్షుని బరిలో సుధాకర్ రెడ్డి ,గోగూర్ శ్రీ చిన్న శ్రీనివాసరెడ్డి ,వంగర శ్రీకాంత్ రెడ్డి ,జంగా పద్మా రెడ్డి ,నలుగురు పోటీలో ఉండగా అందరూ నామినేషన్ ఉప సంహరించుకున్నారు .దాంతో సుధాకర్ రెడ్డి ఎన్నిక ఏకగ్రీవము అయ్యారు .ఉపాధ్యక్షులుగా గోగురి చిన్న శ్రీనివాస్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శిగా జంగా పద్మ రెడ్డిని ,క్యాషియర్ గా వంగల శ్రీకాంత్ రెడ్డి ,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా అధ్యక్షుడు కుంభాల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సంఘ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని రెడ్డి సంఘం కుల బాంధవులకు హామీ ఇచ్చి ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## చిరుత కలకలం





**వేములవాడ,మార్చ్20:ప్రజాజ్యోతి** రుద్రంగి లోని గోరి లాల్వ ఏరియాలో నాగరం బొర్రయ్య అనే రైతు పొలం వద్ద ఉన్న పశువుల పాకలో కాపాల కుక్కను చిరుత చంపి తిన్నది ఈ సందర్భంగా రైతు బొర్రయ్య మాట్లాడుతూ.ప్రతి రోజు రాత్రి ఆవులను బర్రను పశువుల పాక వద్ద కట్టేసి వెళ్తానని అలాగే రెండు కుక్కలను కాపలాగా కట్టేసి వెళ్తానని ఈ రోజు ఉదయం వచ్చి చూసే సరికి ఒక కుక్కను చిరుత చంపి వేసిందని ఆవేదన వ్యక్తం చేశాడు కుక్కను 8 వేల రూపాయలు పెట్టి కొనుగోలు చేసి పశువుల కు కాపలాగా ఉంచే వాడినని దానికి ముద్దుగా షేర్ అని పిలిచే వాడినని ఆవేదన వ్యక్తం చేస్తూ చిరుత పులిని త్వరగా పట్టుకోవాలని అధికారులను వేడుకున్నాడు గతంలో ఇదే ఏరియాలో లేగా దూడను చిరుత దాడి చేసి చంపిందని రైతులు తెలిపారు.కుక్కను చంపిన చోట పెనుగులాట జరిగినట్టు ఆనవాళ్లు కనిపించియాని రైతు తెలిపాడు.

## రహదారి నాణ్యతను దెబ్బతీస్తున్న పైపులైన్ తవ్వకాలను ఆపండి

- కల్వచర్ల కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు రెండ్ల కృష్ణమూర్తి



**రామగిరి, మార్చి 20 (ప్రజాజ్యోతి) :** మండలంలోని కల్వచర్ల గ్రామంలో కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన సీసీ రోడ్డు ప్రారంభించిన కొంత కాలానికే ముప్పులో పడటం ప్రభుత్వాధికారుల పనితీరుపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోందని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రెండ్ల కృష్ణమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల రూ.2.6 కోట్లతో ప్రభుత్వ నిధులతో నిర్మించిన 18 ఫీట్ల వెడల్పు గల రహదారి పక్కనే నిర్లక్ష్యంగా పైప్‌లైన్ పనుల కోసం గుంతలు తవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో నిర్మించిన ఈ రహదారిని కాపాడాల్సిన బాధ్యత ఉన్న అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించడం విచిత్రమని విమర్శించారు. రహదారి అంచుల్లో తవ్వకాల వల్ల మట్టి లోపలికి జారిపోతూ నిర్మాణ బలం దెబ్బతింటోందని, సరైన పర్యవేక్షణ లేకుండా పనులు కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. ప్రజా ధనంతో నిర్మించిన రహదారిని రక్షించడంలో అధికారులు విఫలమవుతున్నారని, ప్రణాళికా రహితంగా చేపడుతున్న పనులు ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తున్నాయని ఆరోపించారు. పైప్‌లైన్ పనులను రహదారి నుంచి సురక్షిత దూరంలో చేపట్టాలని, ఇప్పటికే తవ్విన ప్రాంతాలను నాణ్యమైన సిమెంట్, కంకరతో పూడ్చి రహదారిని బలపరచాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై రామగిరి ఎంపీడీవో, గ్రామ సెక్రటరీలకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. సమస్యపై వెంటనే స్పందించి చర్యలు లేనిపక్షంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఒర్రె సదయ్య, వీరబోయిన రాజమౌళి, కోలిపాక సత్తయ్య, బూడిద రాజేందర్, గొట్టిముక్కల మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొని, అభివృద్ధి పేరుతో ప్రజా ధనాన్ని వృథా చేయడాన్ని సహించబోమని స్పష్టం చేశారు.

## బాబానంటూ నగదు బంగారంతో హుడాయింపు

**కాల్వ శ్రీరాంపూర్ మార్చి 20 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .మొట్లపల్లి గ్రామంలో. నేను బాబాను అంటూ. జాతకం చూసి పూజలు చేస్తానని. నమ్మించి. గోనె రాజారాం వద్ద. 4 వేలు నగదు తో పాటు కొంత బంగారం. బందెల కలమ్మ. వద్ద 16 వేలు.దామెర. మొగలి .వద్ద. 16 వేలు తీసుకొని .మళ్లీ ఉదయం వస్తానని. కూడా యించాడు. తెల్లారి రాకపోవడంతో మోస పోయానని .గమనించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు. చేసి నట్లు.బాధితు లు.తెలిపారు.

## రంజాన్ కిట్లు పంపిణీ చేసిన సర్పంచ్



**ధర్మారం,మార్చి20(ప్రజా జ్యోతి న్యూస్):** రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ధర్మారం మండలం ఖిలావ నపర్తి గ్రామంలో ముస్లింకు రాష్ట్ర ప్రభుత్వం అందించే రంజాన్ తోఫా కిట్లను గ్రామ సర్పంచ్ మోతే కనకయ్య ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కనకయ్య మాట్లాడుతూ.. రంజాన్ పండుగ క్రమ శిక్షణ, దాతృత్వం, సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. గ్రామంలోని ముస్లిం కుటుంబాలు పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోతే కావ్య వెంకటేష్, వార్డు సభ్యులు, ముస్లిం నాయకులు మహమ్మద్ అంకుస్, రంజాన్, రఫీ, రహీమ్, రషీద్, సాధిక్, ముస్తాఫా పాల్గొన్నారు.

## మొట్లపల్లిలో అంగన్వాడి పాలు నీటి పాలు

**పర్యవేక్షణ లోపం అంటున్న గ్రామస్తులు.**



**కాల్వ శ్రీరాంపూర్ మార్చి 20 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .మోట్లపల్లి గ్రామ శివారులో .గల కొత్త కుంట. గౌర్రె లో. అంగన్వాడిలో. గర్భిణీ స్త్రీలు బాలింతలు .పిల్లలకు అందించే .పౌష్టికాహార పాల ప్యాకెట్లు .శుక్రవారం ఉదయం వెలుగు చూశాయి.దీంతో గ్రామంలో తీవ్ర చర్చ నెలకొంది. ఈ విషయమై పలువురు గ్రామస్తులు.ఐసిడిఎస్ సూపర్వైజర్లకు .సమాచారం అందించగా .సూపర్వైజర్లు సావిత్రి .పద్మలు .గ్రామంలో గల రెండు అంగన్వాడి సెంటర్లను తనిఖీ చేసి. విచారణ చేపట్టారు. విచారణలో పాల ప్యాకెట్లు అందరికీ పంచినట్లు తేలిందని ఐసిడిఎస్ సూపర్వైజర్లు తెలిపారు .మరి ఈ ప్యాకెట్లు ఎక్కడి .అనే చర్చ గ్రామంలో నెలకొంది. పర్యవేక్షించవలసిన అధికారులు వారి నిర్లక్ష్యం వల్లనే పౌష్టికషక ఆహారమైన ఈ పాల ప్యాకెట్లు నీటి పాలు అవుతున్నాయని. గ్రామస్తుల ఆరోపిస్తున్నారు .ఈ ప్యాకెట్లు ఎక్కడి అని తేల్చాల్సిన అవసరం ఐసీడీఎస్ అధికారులపై ఉంది.

# బడ్జెట్లో విద్య,ఆరోగ్య రంగాలకు అన్యాయం

**ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి..**



**కరీంనగర్ టౌన్, మార్చి 20 (ప్రజాజ్యోతి )** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్పై ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ముఖ్యంగా విద్య, వైద్య రంగాలకు కేటాయించిన నిధులు ప్రజల ఆశలకు, రాష్ట్ర అవసరాలకు సరిపోకుండా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఆయన గుర్తుచేశారు.విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తామని, ఈ రంగాల్లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన నిధులు కేటాయిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని చెప్పారు.అయితే, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఆ హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.ప్రస్తుత బడ్జెట్లో విద్యా రంగానికి కేటాయించిన నిధులు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, ఉపాధ్యాయుల కొరత నివారణ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే కార్యక్రమాలకు సరిపోవని ఆయన అభిప్రాయపడ్డారు.విద్యారంగానికి 26,674 కోట్లు అనగా మొత్తం బడ్జెట్లో విద్యకు 8.22 శాతం మాత్రమే కేటాయించారు. ప్రస్తుత బడ్జెట్ లో గత సంవత్సర కేటాయింపుల కంటే ఇది కేవలం 0.63 శాతం మాత్రమే పెంచి కేటాయింపులను 8.22 శాతంకు కుదించారనీ కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో 2024-25 లో 7.3 శాతం, రెండవ సంవత్సరం 2025-26 లో 7.57 శాతం, ప్రస్తుత బడ్జెట్లో 8.22 శాతం మాత్రమే కేటాయించింది.కానీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం తానిచ్చిన హామీనీ సైతం నిలబెట్టుకోక పోవడం శోచనీయం అనీ అన్నారు..అలాగే వైద్య రంగంలో కూడా ఆసుపత్రుల మౌలిక సదుపాయాల అభివృద్ధి, వైద్య సిబ్బంది నియామకాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవల బలోపేతానికి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని విమర్శించారు.ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్లో సామాన్య ప్రజల అవసరాలు పక్కనపెట్టబడినట్లు కనిపిస్తోందని, ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలకు తగిన నిధులు లేకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. ఇది రాష్ట్ర అభివృద్ధికి ప్రతికూల ప్రభావం చూపుతుందని హెచ్చరించారు.అంబటి జోజి రెడ్డి ప్రభుత్వం వెంటనే తన వైఖరిని మార్చుకుని విద్యా మరియు వైద్య రంగాలకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన నిధులను పెంచాలని డిమాండ్ చేశారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని గుర్తుచేస్తూ, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు,రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆశలు నెరవేర్చే విధంగా, సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని బడ్జెట్ను పునఃసమీక్షించాలని ఆయన కోరారు.

## ప్రజలను మభ్యపెట్టే అంకెల గారడీ బడ్జెట్

- సి పి ఎం కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి



**కరీంనగ ర్ టౌన్,మార్చి 20 (ప్రజాజ్యోతి )** 2026–27 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్పై సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఈ బడ్జెట్ ప్రజలను మభ్యపెట్టే విధంగా ఉందని, అంకెల గారడీ తప్ప ప్రజలకు ఉపయోగం లేదని అన్నారు.ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రూ.3,24,234 కోట్ల బడ్జెట్ వాస్తవ పరిస్థితులకు విరుద్ధంగా ఉందని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న డంప్ యార్డు సమస్య, రైల్వే లైన్లకు కేటాయింపులు లేకపోవడం గమనార్హమన్నారు.ఉత్పాదక రంగాలకు తగిన నిధులు కేటాయించలేదని, ఇరిగేషన్ శాఖకు కేవలం రూ.22,615 కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. పెండింగ్ ప్రాజెక్టులు ఎలా పూర్తిచేస్తారో స్పష్టత లేదన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన 400కు పైగా హామీల అమలుకు బడ్జెట్లో కేటాయింపులు లేవని విమర్శించారు. ఉన్నత విద్య, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదన్నారు.నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి అంశాలు బడ్జెట్లో లేకపోవడం నిరాశ కలిగించిందన్నారు. కార్మికులు, రైతులు, కూలీలు, మధ్యతరగతి ప్రజల సమస్యలకు ఈ బడ్జెట్ పరిష్కారం చూపలేదని పేర్కొన్నారు.బడ్జెట్ను సవరించి ప్రాధాన్యత రంగాలకు తగిన నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

## భూసరిహద్దులు గుర్తించండి



**ఎల్లారెడ్డిపేట మార్చి 20(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండల లోని రాచర్ల బొప్పాపూర్ గ్రామ పంచాయతీకి సంబంధించిన సరిహద్దు గుర్తింపు నిర్ణయించాలని కోరుతూ రాచర్ల బొప్పాపూర్ నూతన పాలకవర్గం స్థానిక ఎల్లారెడ్డిపేట తాసిల్దార్ కి వినతి పత్రం అందించారు. భూ సరిహద్దు సమస్య వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పాలకవర్గానికి ఇబ్బందిగా మారిందని తొందరలో సమస్యను పరిష్కరించాలని వారు తాసిల్దార్ను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి కొండాపురం వెంకటరెడ్డి వార్డు సభ్యులు కొత్త ప్రసాదరావు, చల్లా పద్మా రెడ్డి ,బొమ్మన వేణి వెంకటేశు, బిఆర్ఎస్ నాయకులు ఇల్లేంద్ర శ్రీనివాస్ రెడ్డి ,ఏలూరు శ్రీనివాస్, మరియు శ్రీ బాబులు పాల్గొన్నారు .

## ఎంపీ ఈటల రాజేందర్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన విలాసాగర్ సర్పంచ్

**జమ్మికుంట, మార్చి20 (ప్రజాజ్యోతి ):** మల్కాజ్గిరి ఎంపీ, మాజీ మంత్రి ఈటల రాజేందర్ జన్మదినాన్ని పురస్కరించుకొని జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామ సర్పంచ్ గరిగంటి శ్రీధర్ ఆధ్వర్యంలో నాయకులు ఈటల నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈటల రాజేందర్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి తెలంగాణ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన ఎప్పుడూ ముందుండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అరెల్లి భాస్కర్, వార్డు సభ్యుడు గరిగంటి లింగమూర్తి, నాయకులు వెంకటేష్, కుక్కల రమేష్, గరిగంటి అశోక్, కొలిపాక శ్రీనివాస్, చిలుక అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల సౌకర్యాలు కల్పనకు విరాళం

**ఎండపల్లి, మార్చి 20 ప్రజా జ్యోతి** మండలంలోని, గుల్లకోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి కృషితో, సీడ్ గ్రోస్ విత్తన ఉత్పత్తి సంస్థ ఒక లక్ష అరవై ఒక్క వేయి,నూట యాభై రెండు రూపాయల భారీ విరాళం అందించారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి మాట్లాడుతూ, సీడ్ గ్రోస్ విత్తన సంస్థ సామాజిక బాధ్యతతో సిఎస్ఆర్ కింద పాఠశాల భవనం తరగతి గదులకు అలాగే గొట్టపు భావికి టెక్స్మో పంప్ సెట్ అమర్చే నిమిత్తం ఒక లక్ష అరవై ఒక్క వేయి నూట యాభై రెండు రూపాయలు వెచ్చించడం జరిగిందని, సదర్ నిధులను ఆన్లైన్ బదిలీ చేయడం ద్వారా ఏసియన్ పెయింట్ సంస్థకు బదిలీ చేసి రంగులు వేయించడం జరిగిందని ఆకర్షణీయమైన తరగదు గదుల ద్వారా విద్యార్థులు పాఠశాల వైపు ఆకర్షితులు అవుతారని నమోదు తో పాటు హాజరు శాతం పెరుగుతుందని మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని మరింత సౌకర్యవంతంగా నిర్వహించడానికి విద్యార్థుల భౌతిక అవసరాల నిమిత్తం మీరు అందుబాటు కొరకు విద్యుత్ మోటార్ బిగించడం వలన పాఠశాలలో కనీస సౌకర్యాలు మెరుగుపడ్డాయని, ప్రధానోపాధ్యాయులు తెలిపారు, అలాగే పాఠశాలలో అందమైన రంగురంగుల తరగతి గదులు, ఆహ్లాదకరమైన వాతావరణం పచ్చని చెట్లు ఆకర్షణీయమైన ప్రత్యేకమైన ఏకరూప



దుస్తులు చక్కటి క్రమశిక్షణ నాణ్యమైన విద్యా బోధన తో పాటు విజ్ఞాన విహారయాత్రలు నిర్వహిస్తూ ప్రైవేటు కార్పోరేట్ పాఠశాలకు దీటుగా గుల్లకోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శ పాఠశాలగా నిలుస్తుందని తెలిపారు, మా పాఠశాలకు సౌకర్యాల కల్పనకు సహకారం అందించిన సీడ్ గ్రోస్ విత్తన సంస్థ యాజమాన్యానికి, మా పాఠశాల తరఫున విద్యార్థులు తల్లిదండ్రులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఉపాధ్యాయ బృందం తరఫున గ్రామస్తులు తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, సౌకర్యాల కల్పనకు పాఠశాలకు సహకారం అందించిన సదరు సంస్థ బాధ్యులను, త్వరలోనే గ్రామ సర్పంచ్



పంచాయతీ పాలకవర్గం ప్రజల సమక్షంలో అభినందన కార్యక్రమం నిర్వహించడంతో పాటు,జిల్లా మండల విద్యాశాఖ తరఫున సన్మానించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు,

# అర్థశాస్త్రంలో శేకల్ల వాసికి డాక్టరేట్



**బుగ్గారం, మార్చి 20 (ప్రజా జ్యోతి):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని శేకల్ల గ్రామానికి చెందిన అరికెల జగన్ అర్థశాస్త్ర విభాగంలో డాక్టరేట్ (పీహెచ్.డి) పొందారు. ఆయనకు కాకతీయ యూనివర్సిటీ పీహెచ్.డి పట్టాను ప్రకటించింది. అరికెల జగన్, అర్థశాస్త్రంలో పరిశోధక విద్యార్థిగా, అర్థశాస్త్ర విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ మరియు తెలంగాణ తొలి ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ తుమ్మల పాపి రెడ్డి పర్యవేక్షణలో "ఆదివాసి గిరిజనుల సామాజిక, ఆర్థిక అభివృద్ధి – తెలంగాణలో ఒక అధ్యయనం" అనే అంశంపై విశ్లేషణాత్మకంగా పరిశోధన నిర్వహించారు. ఈ పరిశోధనలో గిరిజన ప్రాంతాల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రభావం, జీవన ప్రమాణాల మార్పులు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించినట్లు తెలిసింది. పరిశోధన ప్రాముఖ్యతను గుర్తించిన విశ్వవిద్యాలయం ఆయనకు డాక్టరేట్ అవార్డును మంజూరు చేసింది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం పరీక్ష నియంత్రణాధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్ పీహెచ్.డి పట్టాను అధికారికంగా ప్రకటించారు. అరికెల జగన్ సాధించిన ఈ విజయంపై గ్రామస్తులు, బంధుమిత్రులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను అభినందించారు.

## ఎస్సీ అభివృద్ధి పథకం కింద పశువుల పంపిణీ

**బుగ్గారం మార్చ్ 20(ప్రజాజ్యోతి ):** జిల్లా షెడ్యూల్డ్ కుల సేవల సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమం కింద అర్హులైన లబ్ధిదారులకు పాలిచ్చే పశువుల పంపిణీ చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

ఈ పథకం కింద ఒక్కో లబ్ధిదారునికి సుమారు రూ.2 లక్షల విలువ గల రెండు పాలిచ్చే పశువులను 80 శాతం సబ్సిడీపై అందజేయనున్నట్లు పేర్కొన్నారు. మిగిలిన రూ.40,000ను లబ్ధిదారులు బ్యాంకు రుణం ద్వారా సమకూర్చుకోవాల్సి ఉంటుంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఇప్పటికే బ్యాంకర్లకు అవసరమైన సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. లబ్ధిదారుల రుణాలకు అనుమతి ఇవ్వాలని బ్యాంకులకు ఆదేశాలు అందినట్లు సమాచారం. అర్హత గల అభ్యర్థులు నిర్దేశిత ఫార్మాట్లో దరఖాస్తులను సిద్ధం చేసి సంబంధిత ఎంపీడీఓ కార్యాలయంలో సమర్పించుకోవచ్చని అధికారులు సూచించారు. పూర్తి వివరాలకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు

### మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు

# రంజాన్ తొఫా లు పంపిణీ



**గొల్లపెల్లి మర్చి 20 ప్రజాజ్యోతి** జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ముస్లిం సోదరులకు రంజాన్ తొఫా పంపిణీ చేయడం జరిగింది.నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ముస్లీం సోదరుల అభివృద్ధి కొరకు ఎల్లవేళల తప్పకుండా పనిచేస్తుందన్నారు ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ముస్లిం సోదరులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాపల్లి గంగన్న చెవులమద్ది గంగాధర్ చిర్ర దిలీప్ చెవులమద్ది రమేష్ సిరికొండ తిరుపతి చెవులమద్ది విక్రమ్ గంగాధర నరేష్ చెవులమద్ది మల్లేష్ చెవులమద్ది గంగమల్లు ఆవుల ప్రవీణ్ జేరిపోతుల రాజేష్ తుడం నవీన్ కాలువ మధు తూర్పతి అంజన్న కట్కూరి రామయ్యా రామడుగు తిరుపతి నేరెళ్ళ మహేష్ ముస్లిం సోదరులు మరియు తదితరులు పాల్గొన్నారు

## బుగ్గారం లో రంజాన్ తోపాల పంపిణీ



**బుగ్గారం, మార్చి 20 (ప్రజాజ్యోతి ):** బుగ్గారం మండల కేంద్రంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున రంజాన్ తోఫాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మాత్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. తహసీల్దార్ భూమేశ్వర్, ఇంచార్జ్ ఎంపీడీవో వాసవి సమక్షంలో ముస్లిం సోదర సోదరీమణులకు తోపాలను పంపిణీ చేసి ముస్లిం సోదరులకు అందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్క రాజవ్వ, ఉప సర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల సుభాష్,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నగునూరి నర్సగౌడ్ , ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.